# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
04 జూన్ 2025


# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- చేవెళ్ల డివిజన్ 4 మండలలో, రెవెన్యూ సదస్సులు
- నాలుగు మండలాల్లో 332 అభ్యర్థనలు
- రెవెన్యూ సదస్సులోనే 27 దరఖాస్తులకు పరిష్కారం
- ప్రొసిడింగ్లను అందజేసిన ఆర్డీవో చంద్రకళ, ఎమ్మెల్యే కాలే
- సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచన





**చేవెళ్ల జూన్ 03 (నినాదం న్యూస్):** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు సత్వర పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తోందని ఆర్డీవో చంద్రకళ శాసనసభ్యులు కాలలే యాదయ్య పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భూభారతి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాగా,చేవెళ్ళ మండలంలోని, ఆలూర్, గ్రామంలో తాసిల్దార్ కృష్ణయ్య రైతుల సమస్యలను అవగాహన కల్పించారు. 121 అభ్యర్థనలను రైతుల నుంచి స్వీకరించారు.మ్యాడిమ్యాల గ్రామంలో నయా తాసిల్దార్ రాజేంద్ర కుమార్ రెవెన్యూ సదస్సు నిర్వహించగా, రైతుల నుంచి 43 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. షాబాద్ మండలంలోని పోలారం గ్రామంలో ఎమ్మార్వో అన్వర్ భాష నేతృత్వంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, రైతుల నుంచి అభ్యర్థనలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ భారతి చట్టం 2025 క్రింద రెవెన్యూ సదస్సులు ద్వారా భూధార్ కార్డులు, భూనక్ష, హక్కుల పరిష్కారం, ఇతర భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాయి.

**ప్రజలకు సులభతరమైన ప్రక్రియ**

భూసమస్యల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, అధికారులు గ్రామాలకువెళ్లి సేవలు అందిస్తున్నమని, అన్నారు.

**గ్రామ స్థాయిలో పరిష్కార ప్రక్రియ**

ప్రతి గ్రామంలో తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు దరఖాస్తులను స్వీకరించి, సమస్యలను నేరుగా పరిష్కరిస్తారని, అన్నారు. ఉదాహరణకు, నాలుగు మండలాలలో 8 రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించగా 332 వినతులు వచ్చాయని, అందులో 27 దరఖాస్తులను సత్వరమే అక్కడికక్కడే గ్రామ ప్రజల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించి ప్రొసిడింగ్ అందజేశామని ఆర్డిఓ చంద్రకళ తెలిపారు. ఈసదస్సులు ద్వారా ప్రభుత్వం "ప్రజల వద్దకే పాలనా, రెవెన్యూ" నినాదాన్ని అమలు చేస్తుందని,ఎలాంటి భూ వివాదాలను తావు లేకుండా, గ్రామ ప్రజల సమక్షంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, భూభారతి రెవెన్యూ సదస్సులును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మ్యాడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాజీ అశోక్ మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్, రవీందర్ వివిధ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధిలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలు అందజేత

- హర్షం వ్యక్తం చేస్తున్న పెద్దగొల్లగూడెం లబ్ధిదారులు



**దమ్మపేట, జూన్ 3(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు హక్కు పత్రాలను స్థానిక పంచా యతీ కార్యాలయంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సెక్రటరీ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దుర్గారావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నవరపు నాగేంద్ర, రావుల అప్పారావు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మైసమ్మ శివాలయం రామాలయం భక్తుల సహకారంతోనే అభివృద్ధి




**మహేశ్వరం, జూన్ 3 (నినాదం న్యూస్):** మైసమ్మ శివాలయం రామాలయం ఆలయాలు భక్తుల సహకారంతోనే దినదిన అభివృద్ధి చెందాలని దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి ప్రవీణ్ ఆర్ పి భాస్కర్ అన్నారు.మంగళవారం మైసమ్మ దేవత శివాలయ రామాలయదేవస్థానము,అమ్మవారి పూలు పూజసామాగ్రి అమ్ముకొను హక్కు మరియుశాక్తేయ మొక్కుబడుల రశీదు రుసుములు వసూలు చేసుకునేహక్కు ల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది.పూలు పూజసామాగ్రి అమ్ముకొను హక్కు ల బహిరంగ వేలం లో (3) రు పాల్గొనగా మైసిగండి గ్రామానికి చెందిన ఏం. రాజేశ్ రూ.15 లక్షల 68 వేలకు దక్కించుకున్నారు.శాక్తేయ మొక్కు బడుల రశీదు రుసుములు వసూలు చేసుకునే హక్కు వేలమున కు సరైన పాట రానందున ఈ వేలం వాయిదా వేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పౌండర్ ట్రష్టి లక్ష్మి శిరోళీ,ఈ ఓ స్నేహలత,ఉప ప్రధాన అర్చక మాదారం యాదగిరి, సిబ్బంది పి. క్రిష్ణ చంద్రయ్య , రాములు ,శ్రీనివాసులు శ్రీనివాసులు, శ్రీరాములు గౌడ్,అమ్రు నాయక్, గణేష్ గౌడ్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం



**మహేశ్వరం, జూన్ 3 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన ముసిలి రామయ్య ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ గారు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే రూ 3 వేలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ కూడా రూ.3 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీసర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్యగౌడ్, శ్యాం సుందర్‌రెడ్డి,శేఖర్‌యాదవ్,మల్లేష్ యాదవ్,రాఘవాచారి,శేఖర్, మల్లేష్, ప్రవీణ్ కుమార్,గణేష్, రాఘవేందర్, పోచయ్య,బాలకృష్ణయ్య,బక్కి వెంకటేష్, ముసిలి జంగయ్య,లక్ష్మయ్య,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి



**కుత్బుల్లాపూర్, జూన్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్లో ప్రజల మౌలిక సదుపాయాలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు మంజూరు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జిల్లా బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి తో కలిసి బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి వినతిపత్రం అందజేశారు.

# వెలగని లైట్లు... గ్రామ ప్రజలకు తప్పని చీకట్లు

- నిరుపయోగంగా హైమాస్టు లైట్లు



**కోదాడ (అనంతగిరి),జూన్ 3(నినాదం న్యూస్):** జంక్షన్‌లోని ప్రధాన రోడ్లలో ఏర్పాటు చేసిన సెంట్ర ల్ లైటింగ్ వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోంది. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థను ఆచరణలోకి తీసుకురాకపోగా అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగకంగా మారుతున్నాయి. .ప్రజలు ఆశించిన సెంట్రల్ లైటింగ్ కలగానే మిగులుతుంది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామంలో 2019 సంవత్సరం అప్పటి ప్రభుత్వ హయాంలో హైమాస్టు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. గ్రామంలోని మూడు ప్రధాన కూడలి వద్ద ఈ లైటింగ్ను ఏర్పాటు చేశారు. అప్పటి ప్రభుత్వంలోని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్ వి సి స్టీఫెన్ సన్ ఎమ్మెల్యే కోటా నిధుల ద్వారా 5 లక్షల రూపాయలతో లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన కొన్ని సంవత్సరాలు లైటింగ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామ ప్రజలకు ఉపయోగపడింది. గడిచిన 3 సంవత్సరాలు నుండి వాటిని పట్టించుకోకపోవడం మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలకు ఉపయోగంలో లేకుండా పోయాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన సరైన మరమ్మతులు చేయించకపోవడంతో గ్రామ ప్రజలకు విద్యుత్ కాంతులను అందించలేకపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపయోగకంగా ఉన్న లైటింగ్ సిస్టంను అందుబాటులోకి తేవాలని గ్రామ ప్రజలకు కోరుతున్నారు.

# సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**హైదరాబాద్, జూన్3(నినాదం న్యూస్):** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)ల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యా ర్థులు సత్తాచాటారని శ్రీ చైతన్య విద్యాసంస్థల సీఈవో, అకడమిక్ డైరెక్టర్ సుష్మ హర్షం వ్యక్తం చేశారు. ఆలిండియా మొదటి ర్యాంకుతో పాటు జనరల్ కేటగిరిలో ఆలిండియా 3, 5,6 11 ర్యాంకులతో శ్రీ చైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించిందన్నారు. ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన వంగల అజయ్‌రెడ్డి (జనరల్, ఈడబ్ల్యూఎస్), జేఈఈ మెయిన్ 2025లో 300కి 300 మార్కులు సాధించడం గమనార్హం. ఆలిండియా 1వ ర్యాంకు డి.జి.రిత్విక్ సాయి (ఓబీసీ), ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మూడో ర్యాంకు మాజిద్ హుస్సేన్, 5వ ర్యాంకు ఉజ్వల్ కేసరి, 6వ ర్యాంకు అక్షత కుమార్ చౌరాస్య, 11వ ర్యాంకు ఆరనవ్ నిగమ్, 16వ ర్యాంకు దేవదత్త మాజి, 18వ ర్యాంకు డి.జి.రిత్విక్‌సాయి, 19వ ర్యాంకు వంగల అజయ్‌రెడ్డి సాధించారని పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 3 ర్యాంకులతో పాటు, 20 లోపు 7 ర్యాంకులు, 50 లోపు 19 ర్యాంకులు, 100 లోపు 29 ర్యాంకులు సాధించారని తెలిపారు. దీనంతటికీ కారణం దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆఫ్‌లైన్ అండ్ ఆన్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిండం వలనే ఈసారి కూడా ఐఐటీ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మహేశ్వరం, జూన్ 3 (నినాదం న్యూస్)**


రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని మీర్కాన్‌పేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. గ్రామస్థులు ఎమ్మెల్యే ని ఘనంగా ఆహ్వానించి, సంప్రదాయ సంపన్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కావలసిన సౌకర్యాల పరంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామస్తుల అభ్యర్థనలపై స్పందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పిఎసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,నియోజకవర్గం సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహ రెడ్డి ,స్థానిక మాజీ ఎంపీటీసీ కాకి రాములు,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్లు పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి ,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,ఢిల్లీ గణేష్ ,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,ఎస్సీ సెల్ సామయ్య,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,ఉద్యమకారుడు కాకి నర్సింహ,సీనియర్ నాయకుడు సురసాని సుదర్శన్ రెడ్డి,కార్యదర్శి బర్కం వెంకటేష్,యూత్ నాయకుడు గొరైంకల రామకృష్ణ,గ్రామ అధ్యక్షుడు కాసోజు శివప్రసాద్ చారి,నాయకులు శంకరి తిరుపతయ్య,ఢిల్లీ పాండు,అంజయ్య,బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు కేంద్రం శుభవార్త

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు పండుగ చేసుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఎప్పుడు లేని విధంగా కేంద్రంలోని బిజెపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకోవడం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ నిర్ణయంతో బడుగు జీవుల్లో ఉన్న బాధలు తొలగించాడని చెప్పారు. ముందస్తు వర్షాల వల్ల రాబోయే మూడు నెలల్లో తీవ్రమైన వర్షాలు వచ్చే నేపథ్యంలో ప్రజలు తిండి గింజలకు తిప్పలు లేకుండా ఉండాలని భావిస్తూ ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్ గ్రేటర్ మున్సిపాలిటీలో కూడా ఈ రేషన్ బియ్యం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు విడతలుగా నిరంతరం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించాలని, ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పారదర్శకంగా ఈ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయవలసిన ఆవశ్యకత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందని



మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీగా భారతీయ జనతా పార్టీ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ముందు చూపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం వచ్చినా కూడా ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయలేదని, గతంలో ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. లక్ష రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయలేదని, రైతులు పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతాంగ సమస్యలను పరిష్కరించలేకపోతుందని అన్నారు. వెంటనే రైతులకు రైతు భరోసా నిధులతో పాటు బ్యాంకుల్లో పంట రుణాలు వడ్డీ లేకుండా ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ కూడా ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురికాకుండా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. కడుపునిండా అన్నం పెట్టే ప్రభుత్వంగా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజల గుండెలలో గూడు కట్టుకుందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపిని చూసి ఈ రాష్ట్ర ప్రభుత్వం నేర్చుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత



**కీసర ప్రతినిధి, జూన్ 03, (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నాగారం మున్సిపాలిటీ 15 వ వార్డులోని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి అందజేయడం జరిగింది.

# ఒక్కరోజులో దొంగని పట్టుకున్న పోలీసులు



**పటాన్‌చెరు, జూన్ 3 (నినాదం న్యూస్):** ఎటిఎం దొంగను ఒక్కరోజులో అరెస్ట్ చేసి రిమాండు కు తరలించిన బొల్లారం పోలీస్ సిబ్బంది.. బొల్లారం గ్రామంలోని బీరప్ప బస్తీ లోని హెచ్డిఎఫ్సి ఎటిఎం లో చోరికి ప్రయత్నించిన మాలీ గణేష్ తండ్రి రమేష్ అనే నేరస్థుడి ని సీసీ కెమెరాలు ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించిన బొల్లారం పోలీస్ సిబ్బంది. నిందితుడు మాలీ గణేష్ కుటుంబ మహారాష్ట్ర నుండి వలస వచ్చి బీరప్ప బస్తి బొల్లారం నివా సముంటున్నారు. నిందితుడు విలాసాలకు అలవాటు పడి గతం లో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో దొంగతనం చేసినాడు.నిందుతుడు స్క్రూ డ్రైవరు సహాయంతో ధ్వంసం చేయగా, అలారం రావడం తో అక్కడినుండి వెళ్లిపోయినాడు. వెంటనే స్పందించిన బొల్లారం పోలీస్ వారు స్పెషల్ టీంతో నిందితుణ్ణి పట్టుకొని అతన్ని రిమాండ్ కు తరలిచాము అని బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించొద్దు



**హుజూర్‌నగర్,జూన్ 03 ( నినాదం న్యూస్):** నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఎవరూ అడ్డంకులు కల్పించొద్దని పట్టణంలోని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడలి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి పక్కన తాత్కాలికంగా అంబేద్కర్ జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.రోడ్డు వెడల్పులో భాగంగా రాగి చెట్టుకింద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అప్పటి పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పునర్ నిర్మిస్తామని మాట ఇచ్చి,,,తప్పినందున ఈ రోజున అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని కానీ విద్యుత్ శాఖ వారు అడ్డు వస్తున్నందున సంబంధిత మున్సిపాలిటీ వారు తాసిల్దారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వారు కోరారు శంకుస్థాపన కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను ఎంఆర్పిఎస్సి జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి చంద్రయ్య డాల్ఫిన్ శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున శంకర్ రెడ్డి నీలా రామ్మూర్తి టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ కాలం నాగయ్య కొమ్రరాజు వెంకట్ పరికె భరత్ పాల్గొన్నారు.

## చీకటిలోనే జోగ్య తండా

**దోర్నకల్/మరిపెడ జూన్ 03 (నినాదం న్యూస్):**
చీకటిలోనే జోగ్య తండా మగ్గుతుందని తండా ప్రజలు అన్నారు.తండాలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించు చుకుంటే వీధి దీపాలు లేక చీకటిలోనే ఇబ్బందులు పడు తూ పండగ నిర్వహించు కున్నామని అన్నారు.వారం రోజుల నుండి గ్రామ కార్యదర్శికి వీధి దీపాలు వెలగడం లేదని చెప్పిన పట్టించుకోకపోగా, గ్రామ పంచాయతీలో నిధులు లేవంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని తండా ప్రజలు అన్నారు. పండగ జరుపుకుంటున్నా రోజు కూడా కార్యదర్శికి ఫోన్ ద్వారా సమాచారం అందించిన గ్రామ పంచాయతీలో నిధులు లేవంటూ, గ్రామ ప్రజలు డబ్బులు ఇస్తేనే ఏర్పాటు చేస్తామని కార్యదర్శి సమాధానమిచ్చినట్లు తండావాసులు సతీష్,మంగీలాల్,రవివర్మ,సుమన్ అన్నారు..ఇప్పటికైనా తండాలను పట్టించుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## వివాహ ప్రధానానికి హాజరైన మాజీ మంత్రి సతీమణి వాసంతి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) :**
పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన గట్టు రాధాకృష్ణ వివాహ ప్రధానానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు గట్టు కరుణయ్య కూతురు జయశ్రీ ప్రధానానికి ఆమె హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.సింగిరెడ్డి వాసంతి వెంట మాజీ జడ్పిటిసి రఘుపతిరెడ్డి, నాగేంద్రం యాదవ్, మోజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సునీత తిరుపతయ్య, పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, రాజు వర్ధన్ రెడ్డి, నారాయణ, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఉషనయ్య, బాలనాగన్న, గట్టు రమేష్, గట్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాకాణి పోలీస్ కస్టడీపై ముగిసిన వాదనలు

### -5న తీర్పు వెలువరించనున్న కోర్టు

**నెల్లూరు,జూన్ 3(నినాదం న్యూస్):**
క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న గురువారం న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణిని కస్టడీకి తీసుకుంటే లోత్కెన సమాచారం సేకరించవచ్చున్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తి విన్నారని... పోలీస్ కస్టడీకి ఇస్తారన్న నమ్మకం ఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.క్వార్ట్జ్ స్కాంలో 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో కాకాణి నెల్లూరు సెంట్రల్ జ్కెలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు బెయిల్ కావాలంటూ ఈరోజు ఐదో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసును న్యాయస్థానం ఈనెల 5కు వాయిదా వేసింది. అలాగే కాకాణిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి అవసరం ఉందని, ఈ కేసులో ఇప్పటికే చాలా మంది నిందితులు, సాక్షుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరించామని, వీటిన్నింటిపై కాకాణిని విచారించాల్సి ఉందంటూ కస్టడీ కోరారు పోలీసులు. ఆ కస్టడీ పిటిషన్‌పై దాదాపు మూడు గంటల పాటు- ప్రభుత్వ న్యాయవాదులు, కాకాణి తరపు న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈనెల 5కు వాయిదా వేసింది. కచ్చితంగా కాకాణిని కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని పోలీసుశాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాకాణికి కస్టడీకి తీసుకుంటేనే ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ చేయగలిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. కాగా.. క్వార్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం కేసులో మాజీ మంత్రి కాకాణిని గత నెలలో బెంగళూరు సవిరీపంలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాకాణి ఏ4గా ఉన్నాయి. ఈ కేసు విచారణకు రావాలంటూ కాకాణికి పలుమార్లు పోలీసులు నోటీ-సులు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కేసు నమోద్కెన తర్వాత తాను ఎక్కడికి పోనని.. నెల్లూరులోనే ఉంటానని, విచారణకు సహకరిస్తానని చెప్పిన ఆయన.. ఆ తరువాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అంతేకాకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసినప్పటికీ అక్కడ కూడా కాకాణికి ఎదురుదెబ్బే తగిలిలింది. దాదాపు 55 రోజులుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.

## ప్రజలంటే జగన్‌కు అసహ్యం

- ఆయన తీరే ఇందుకు నిదర్శనం
- బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

**అమరావతి,జూన్ 3(నినాదం న్యూస్):**
గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చ్కెన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికిరాడని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు.రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జ్కెళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు- మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్నట్లు- ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చీరాలలో కిరణ్ కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్క్రెవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు, కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటు-న్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## రామేశ్వరానికి ప్రత్యేక రైలు

**హైదరాబాద్, జూన్ 3(నినాదం న్యూస్):**
తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి - రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి-రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు-, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతుర్రై, తిరువూర్, తిరుతుర్రైపూండి, అదిరం పట్టణం, పుదుకొట్టై అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదుర్రై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయని వివరించింది.

# అందరం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- ఏ ఒక్కరూ నష్టపోకుండా తగిన పరిహారం చెల్లిస్తామని హామీ





**వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్)**
అందరం కలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఏ ఒక్కరు నష్టపోకుండా తగిన పరిహారం చెల్లిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని పానుగల్ రోడ్డులో 22, 23 వార్డులలో ఎమ్మెల్యే మేఘారెడ్డి రోడ్డు విస్తరణలో నివాసాలను కోల్పోతున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వనపర్తి ఆర్డీఓ, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో బాధితులను ఎమ్మెల్యే కలిశారు. క్షేత్రస్థాయిలోనే బాధితులకు కావలసిన వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడు తూ గత బీఆర్ ఎస్ పాలనలో రోడ్ల విస్తరణకు అంకురార్పణ చేశారని, నాడు ఎన్నో హామీలను గుప్పించి అడుగడుగునా తమను మోసం చేసి పోయారని, ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారి గోడును వెళ్లబోసుకున్నారు. బాధితుల నష్టాన్ని బట్టి కావలసిన పరిహారాన్ని అందించాలని వారు కోరారు. ఇప్పటికే కొంతమందికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించారని, అవి ఉపయోగానికి పనికి రాకుండా ఉన్నాయని...వాటిని సరిచేసి ఇవ్వాలని, వృద్ధులైన తమకు సెకండ్ ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్లలో ఇండ్లను కేటాయిస్తే వెళ్లలేకపోతున్నామని వారు వాపోయారు.తమకు అనుకూలమైన చోట ఇప్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. బాధితుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందిస్తూ రోడ్డు వెడల్పు చేయడం తప్పనిసరి అని.. దానికి అందరూ సహకరించాలని, రోడ్డు వెడల్పులో ఇండ్లను కోల్పోతున్న ప్రతి ఒక్కరికి వారి వారి నష్టానికి తగినట్లుగా తగిన సహాయ సహకారాలు అందజేస్తామని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధితులు తదితరులు పాల్గొన్నారు

# దళిత విద్యార్థుల పేరుతో లూటీ

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగ్ నివేదిక
- ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలి
- పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి




**హైదరాబాద్,జూన్ 3 (నినాదం న్యూస్):**
తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత విద్యార్థుల సంక్షేమ పథకాల పేరుతో నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల వీరీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూటీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 240 మంది విద్యార్థులకు కోడిరగ్ నేర్పించడానికి ఏకంగా నాలుగు కోట్లు- ఖర్చు చేశారని చెబుతున్నారని, ఇది నమ్మదగిన విషయం కాదన్నా సామా రామ్మోహన్ రెడ్డి. మూడు సంస్థల పేరుతో కోడిరగ్ శిక్షణ చేపడతామన్నా, కేవలం రెండు సంస్థలకే అనుమతులు తీసుకున్నారు అంటూ మండిపడ్డారు. ఈటెండర్ ప్రక్రియ చేపట్టకుండా కోర్సులకు ఖర్చులు చేసినట్టు రామ్మోహన్ ఆరోపించారు. ఐఐటీ-, జేఈఈ ఆన్‌ల్కెన్ కోర్సుల పేరుతో రూ. 20 కోట్లు ఖర్చు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా లక్షా ఇరవై వేల మందికి ఉచితంగా కోడిరగ్ శిక్షణ ఇస్తున్నామని, ఇది ప్రభుత్వం చేపట్టిన పారదర్శక కార్యక్రమమని వివరించారు. ఈ ఆరోపణలన్నీ కేంద్రం కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాలేనని తెలిపారు. దళిత విద్యార్థుల పేరుతో భారీగా నిధులు మళ్లించారని, అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వమే విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇతర అంశాలపై కూడా ఆయన స్పందించారు. గత పదకొండు ఏళ్లలో ఎస్సీ గురుకులాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ సాధించలేకపోయారని, ప్రస్తుతం మాత్రం అన్ని సీట్లు భర్తీ అవుతున్నాయని తెలిపారు. యూనిఫాం, దుప్పట్ల వంటి అవసరమైన సదుపాయాలనూ మరవకుండా ప్రవీణ్ వదిలి పెట్టలేదని విమర్శించారు. కంఎ÷%-%ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడిరగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు- ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడిరగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడిరగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఐటీ-.. జేఈఈ ఆన్‌ల్కెన్ కోర్స్‌కి రూ.20 కోట్లు- ఖర్చు పెట్టారని.. దీనికి -టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి సైతం లేదని వివరించారు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడిరగ్‌కి తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. అదీ కూడా తమ ప్రభుత్వం నేర్పిస్తుందని చెప్పారు. ఆర్ ఎస్ ప్రవీణ్ ఫ్రాడ్‌పై ప్రభుతాన్ని కాగ్ నివేదిక కోరిందన్నారు. అదే విధంగా సమ్మర్ క్యాంప్‌ల పేరు వీరీద కూడా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు.యూనిఫాం..దుప్పట్లు- కూడా వదిలి పెట్ట లేదన్నారు

# తుని రైలు దగ్గం కేసులో సర్కార్ కక్షసాధింపు చర్య

- కావాలనే హైకోర్టుకు వెళ్లే యోచన
- కాపులంటే చంద్రబాబుకు పడదు : అంబటి

**అమరావతి,జూన్ 3(నినాదం న్యూస్):**
2014 - 19 మధ్య కాలంలో జరిగిన తుని రైలు దగ్ధం కేసులో కాపు నేత ముద్రగడ పద్మనాభం సహా మరో 40 మందిపై అప్పట్లో కేసు నమోద్కెందని.. ఆ తర్వాత సరైన సాక్ష్యాలు లేకపోవటంతో కోర్టు కొట్టివేసిందని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు.. అప్పటి ఘటనపై తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లాలనుకుందని చెప్పారు.. సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..? అని ప్రశ్నించారు. కాపులను బీసీల్లోకి చేరుస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఈ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలను ముద్రగడ పద్మనాభం నిరసనలకు ఆందోళన చేపట్టారని.. తునిలో భారీ బహిరంగ సభ జరిగిందన్నారు.. సభ తర్వాత రైల్వే ట్రాక్ పై రత్నాచల్ ఎక్స్ ప్రెస్ తగులబడిరదని వెల్లడిరచారు. రైలును కాపులే తగులబెట్టారని అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు..ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించారని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.. అప్పట్లో తాను, దాసరి నారాయణరావు, చిరంజీవి, బొత్స వంటి కాపు నేతలు హైదరాబాద్ లో సమావేశమయ్యామన్నారు.. వంగవీటి రంగాను కోల్పోయినట్లు- ముద్రగడను కోల్పోకూడదని గట్టిగా తీర్మానించుకున్నట్లు- తెలిపారు.. చంద్రబాబు ముద్రగడపై కక్షయ కట్టి కేసులు పెట్టారని.. నిరసన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టారన్నారు.. జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమకారుల వీరీద పెట్టిన కేసులు మొత్తం తీసివేయించారని చెప్పారు.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసుపై అప్పీలు చేయాలని జీవో ఇచ్చినట్లు తెలిపారు. కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గమని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం.. ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం.. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా ఆ అప్పీలు ఆపివేస్తూ జీవో ఇచ్చారా.. అలా వచ్చి ఉంటే వాళ్ళంత అసమర్థులు మరొకరు ఉండరు.. ఎందుకు సంతకం పెట్టారు.. ఎందుకు వద్దన్నారు.. చంద్రబాబు బయటకు వచ్చి పొరపాటు- జరిగిందని ఒప్పుకోవాలి.. మేము 2వ తేదీ ఇచ్చిన జీవో పొరపాటు-న వచ్చింది.. కళ్ళు మూసుకున్నామని చెప్పాలి.. తనది దేగ కన్ను అని చెప్పుకునే చంద్రబాబు.. వీరికు ఇది కనిపించలేదా.. కాపు సమాజానికి సమాధానం చెప్పాలని చంద్రబాబును కోరుతున్నా.. చంద్రబాబు సమాధానం చెప్పకుంటే మా కార్యాచరణ రూపొందిస్తాం.. నీ ప్రభుత్వంలో జీవో ఎలా వచ్చిందో వీరికే తెలియదా.. ఎలా వచ్చిందో ఎం-క్రై-÷%-%వరీ చేసే పరిస్థితికి దిగజారిపోయారా.. ఇవన్నీ డ్రామాలు.. లీకులు ఇచ్చి తూచ్ అనాలని చూస్తున్నారు.. అందరూ దొంగలు.. అన్నీ నాటకాలు.. వైసీపీ కాపులపై తీసేసిన కేసులు మళ్లీ పెట్టాలని చూస్తున్నారా.. ఇవాళ టీ-డీపీలో ఉన్న చాలామంది కాపులు తుని సభకు వచ్చారు.. కాపులను బీసీల్లో చేర్చటం మా సెంటిమెంట్.. ఏ పార్టీలో ఉన్నా కాపులందరితో మాట్లాడతాం.. చంద్రబాబు ఏమైనా చేస్తాడు.. కొట్టేసిన కేసులు మళ్లీ తిరగతోడతాడు.. అడ్డు అదుపు లేని అరాచక పాలన చేస్తుంది.. ట్రిపుల్ ఆర్ వ్యాఖ్యలని పెద్దగా సీరియస్ గా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం



**భీమవరం,జూన్3(నినాదం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చ్కెర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు దినం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వీరీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనేది వెన్నుపోటు- అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు-ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు- పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

### జగన్ పహల్గాం

## తీవ్రవాదులకంటే ప్రమాదకరం

**-వైసిపి ప్రభుత్వాన్ని జూన్ 4 న ప్రజలు సమాధి చేశారు**

**-టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శ**

**విజయవాడ, జూన్ 3(నినాదం న్యూస్):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో అనేక మార్పులు వచ్చాయని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గత ఐదేళ్లు ఫ్యాక్షన్ మెంటాలిటీ- కలిగిన వ్యక్తి రాష్ట్రాన్ని పాలించారని.. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరరాచక,విధ్వంస పూరిత పాలన సాగిందన్నారు. జగన్ ప్రభుత్వానికి జూన్ 4 న రాష్ట్ర ప్రజలు సమాధి చేశారని చెప్పారు. వైసీపీ వెన్నుపోటు దినం చేయటం కన్నా సంవత్సరీకం చేసుకోవాలని.. జగన్ లాంటి దౌర్భాగ్య పాలనను చూసి ప్రజలు గత యేడాది జూన్ 4 న పిండం పెట్టారన్నారు. జగన్ వెన్నుపోటుకు ప్రతిరూపం.. సీఎంగా ఉంటూ పులివెందులకు త్రాగునీరు ఇవ్వలేని వెన్నుపోటుదారుడు జగన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎత్తుకుని పెంచిన బాబాయిన హత్య చేయించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. బాబాయి వివేకా కుటుంబానికి వెన్నుపోటు పొడిచినవాడు జగన్ అని వ్యాఖ్యానించారు. ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచారన్నారు. జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరమైన వ్యక్తి.. డబ్బుకోసం అధికారం కోసం ఎంతటి దారుణాని-క్రై-నా ఒడుగడతాడు. అరకు ఏజెన్సీలో కాఫీ తోటలు నరికి గంజాయి పండిరచిన ఘనత జగన్ ది. తెనాలిలో గంజాయి ముఠాలను పోలీసులు కట్టడి చేస్తే అదికూడా జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నాడు. గంజాయి ముఠా సభ్యులను,రౌడీ షీటర్ల ను పరామర్శించటానికి జగన్ వెళ్తున్నాడు అంటే ప్రజలు ఆయన మనస్తత్వం అర్థం చేసుకోవచ్చు. జగన్ అసలు రాజకీయ నాయకుడేనా? ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలు చేయటానికి అర్హుడా అని అడుగుతున్నా... రేపు వైసీపీ ప్రథమ వర్ధంతి.. రాష్ట్ర ప్రజలకి జగన్ ధరిద్రం వదిలిన రోజు.. అన్ని స్కాం లకు తాడేపల్లి ప్యాలస్ అడ్డాగా కనిపిస్తుంది.. త్వరలో జగన్ అరెస్టు అవ్వటం ఖాయం. అని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు.

### బుగ్గమఠం భూములపై

## ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్ 3(నినాదం న్యూస్):**
బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీ-సులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## మచిలీపట్నంలో 'భైరవం' టీమ్ సందడి

**మచిలీపట్నం, జూన్ 3(నినాదం న్యూస్):**
మచిలీపట్నంలో 'భ్కెరవం' టీమ్ సందడి చేసింది. నటులు మంచు మనోజ్, నారా రోహిత్, దర్శకుడు విజయ్ కనకమేడల పట్టణానికి వచ్చారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా మంగళవారం ఉదయం నిర్వహించిన 2కె రన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరితో కలిసి వారు ప్రారంభించారు. పట్టణంలోని కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు రన్ కొనసాగింది. సినీ నటులను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ మచిలీపట్నం రావడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ పోర్టు నిర్మిస్తున్న సీఎం చంద్రబాబుకు సెల్యూట్ అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యాటకశాఖ కీలకమని నారా రోహిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛ్కెర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

**-అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకున్న ప్రభుత్వం**

**అమరావతి,జూన్3 (నినాదం న్యూస్):**
తుని ఘటనలో నమోద్కెన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాద నల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది.